# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 13 ఆగస్టు 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 45

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం



# డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమిక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం

### డిఫాలర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి

### పౌరసరఫరాల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్:సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమిక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు.

ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.




### ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్

# చెల్లదు 'సర్'

హైదరాబాద్: సర్ ప్రక్రియలో ధ్రువీకరణ పత్రంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జారీ చేస్తున్న ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్(ఎఫ్ఆర్‌సీ) చెల్లదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ సర్టిఫికెట్ రేషన్ కార్డుకు సమానమైన డాక్యుమెంట్ మాత్రమేనని వెల్లడించింది. సుప్రీంకోర్టు ఆమోదించిన 12 ధ్రువపత్రాల్లో రేషన్‌కార్డు లేనందున దాని ఆధారంగా ఇచ్చే ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని వివరించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా జారీ చేసిన సర్టిఫికెట్ మాత్రం సర్‌కు ధ్రువీకరణ పత్రంగా సమర్పించవచ్చని స్పష్టత ఇచ్చింది. సర్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న ఎఫ్ఆర్‌సీపై స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖలు రాసింది. ఈ పత్రం మంజూరుపై న్యాయస్థానంలోనూ పిటిషన్ దాఖలైంది. రాజకీయంగా దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది.

గత నెల 25న జీవో జారీ...సర్‌లో భాగంగా నోటీసులు అందుకునే ఓటర్లు కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొన్న 12 ధ్రువపత్రాల్లో ఏదో ఒకటి చూపాలి. అందులో ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ పత్రం కూడా ఉంది. ఈ నెల 17న ఓటర్ల ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు. ఎన్నికల అధికారులకు సంశయం ఉన్న ఓటర్లకు, సర్-2002తో మ్యాపింగ్ చేయని ఓటర్లకు నోటీసులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ: గత రెండు రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోతున్నాయి. వరుసగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. శ్రావణమాసం కావడంతో ధరలు పెరగడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1,040 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 950 రూపాయలు..18 క్యారెట్ల బంగారంపై 770 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 11 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,54,860 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,41,950 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,16,140 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.



## ఒకేసారి ఇళ్ల మంజూరుకు కేంద్రాన్ని కోరిన పొంగులేటి

### కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12:ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ 2.0 కింద తెలంగాణ రాష్ట్రానికి 11 లక్షల 56 వేల 915 ఇళ్లను ఒకేసారి కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ


తరువాయి 2 వ పేజీలో..

# తెలంగాణ నీటి వాటాపై రాజీ ప్రసక్తే లేదు

### జీఆర్ఎంబీ సమావేశంలో హక్కుల కోసం గట్టిగా వాదిస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్: జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ బోమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల నీటి కేటాయింపుల్లో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం హాజరై తెలంగాణకు రావాల్సిన న్యాయమైన నీటి వాటా కోసం బలంగా వాదిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ (మిగతా 2వ పేజీలో)



## యువతకు ప్రధాని మోదీ కీలక సూచనలు

### అడ్డదారులు ఎంచుకుంటే జీవితంలో తీవ్ర నష్టాలు

### సోషల్ మీడియా, రీల్స్ విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలి

న్యూఢిల్లీ, ఆగస్టు 12:నేటి తరం యువత జీవితంలో అడ్డదా రుల వెంట పడకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించా రు. షార్ట్‌కట్ మార్గాలు చివరకు తీవ్ర నష్టాలకు దారితీస్తాయని హెచ్చరించారు. సోషల్ మీడియా ప్రభావం, ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ విషయంలోనూ యువత అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీలో మాజీ -2 వ పేజీలో..

## మేడిగడ్డ.. కేసీఆర్‌కు మళ్లీ నోటీసులు

### భూపాలపల్లి జిల్లా కోర్టు కీలక ఆదేశాలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు కోర్టు మళ్లీ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు కేసు విచారణకు సంబంధించి కేసీఆర్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది.





## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై స్టే

### 8 జీవోల అమలు నిలిపివేత

### లబ్ధిదారులకు చెల్లింపులూ చేయరాదు: హైకోర్టు

హైదరాబాద్: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకాల అమలు నిమిత్తం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోల అమలుపై స్టే విధించింది. ఈ జీవోల ఆధారంగా ఎంపికైన లబ్ధిదారులకు ఎలాంటి చెల్లింపులూ చేయరాదని తేల్చి చెప్పింది. ఈ జీవోలను సవాలు చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ వాదనలు వినిపిస్తూ ఈ పథకాల అమలు నిమిత్తం జారీచేసిన జీవోలకు రాజ్యాంగబద్ధత లేదన్నారు. ఈ పథకాల అమలుకు ప్రభుత్వ నిధులను భారీ మొత్తంలో వెచ్చించడం రాజ్యాంగ విరుద్ధం. విధివిధానాలను కార్యనిర్వాహక శాఖ రూపొందించడం చెల్లదు. అధికరణ 246 ప్రకారం చట్టాలను రూపొందించే అధికారం పార్లమెంట్, శాసనసభలకు మాత్రమే ఉంటుంది. ఆ అధికారాలను కార్యనిర్వాహక శాఖ తీసుకుని విధానాలను రూపొందించజాలదు.ఏ వర్గం అభివృద్ధికి తీసుకునే నిర్ణయమైనా శాసనపరమైన అధికార పరిధిలోనే ఉండాలి. ఈ జీవోలను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం జారీ చేశారు. సమాచార హక్కు ద్వారా తీసుకున్న వివరాల ప్రకారం 2014 నుంచి ఇప్పటివరకు సుమారు రూ.13 వేల కోట్లకుపైగా ఈ పథకాల కోసం వెచ్చించారు" అని వివరించారు.

**"ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన అవివాహిత యువతులకు ఆర్థిక సాయం అందించే ఉద్దేశంతో 2014లో ప్రభుత్వం ఈ పథకాల్ని ప్రారంభించి వివిధ జీవోలను జారీ చేసింది. అనంతరం బీసీ, ఈబీసీ వర్గాలకూ విస్తరించింది. ఎటువంటి చట్టపరమైన నిబంధనల మద్దతు లేకుండానే ఆ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారు. ఆదాయ పరిమితితో సహా అర్హత ప్రమాణాలను ఏ ప్రాతిపదికన నిర్ణయించారో చెప్పడంలేదు.**

వేగుచుక్క

# హర్ ఘర్ తిరంగా..

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ఆధ్వర్యంలో నగరంలో జాతీయ పతాకాల పంపిణీ...



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్**

: దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకాలను తమ ఇంటిపై ఆవిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గాంధీ చౌక్ లో బుధవారం త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత స్వాతంత్రానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాతీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ 2022లో హారిక తిరంగా ప్రారంభించారన్నారు. ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి ప్రజల్లో దేశభక్తి జాతీయ జెండాపై వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం దీని ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. 2022 ఆగస్టు 3న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీలో ఎర్రకోట నుంచి ఇండియా గేట్ వరకు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ని నిర్వహించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, ఎర్రం సుధీర్, బంటు రాము, బంటు ప్రీతి, శ్యామల, మల్కాయి మహేందర్, సునీత రాజు, బొబ్బిలి సువర్ణ వేణు, వైష్ణవి సుధా, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, జ్యోతి మురళి, మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు ముద్దు..డీలిమిటేషన్ వద్దు

## ప్రస్తుత సంఖ్య ఆధారంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు.. తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తీర్మానం

చెన్నై,ఆగస్ట్12(ఆర్ఎన్ఎ): అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా తమిళనాడు ప్రభుత్వం వరుస తీర్మానాలను ప్రవేశపెడుతోంది. మొన్న రాష్ట్రగీతం, నిన్న నీట్.. నేడు డీలిమిటేషన్‌పై తీర్మానాలను తీసుకువచ్చింది. లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్‌కు తాము అంగీకరించేదే లేదని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్న తమిళనాడుకు డీలిమిటేషన్‌తో నష్టం జరుగు తుందని అన్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గ పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలన్నిటికీ నష్టమని చెప్పారు.

ఈ తీర్మానంలో సీఎం విజయ్ మొత్తం మూడు డిమాండ్స్‌ను కేంద్రం ముందుంచారు. లోక్‌సభ సీట్ల సంఖ్యను ఎప్పటికీ 543 వద్ద స్తంభింపజేయాలని అన్నారు. రాష్ట్రాలకు ప్రస్తుతమున్న ఎంపీ సీట్ల సంఖ్యను శాశ్వతం చేయాలని అన్నారు. రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని అన్నారు. నియోజకర్గాల పునర్ వ్యవస్థీకరణ (ఆ÷తిపతిబిజీబితినీని) కోసం కేంద్రం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకించింది. అదే సమయంలో మహిళా రిజర్వేషన్‌కు మద్దతు ఇచ్చింది. ప్రస్తుతమున్న



543 సీట్లతోనే దానిని అమలు చేయాలని విజయ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయని ఈ సందర్భంగా సీఎం విజయ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నష్టం వాటిల్లొచ్చని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను అలాగే కొనసాగించాలి. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం కేటాయించిన స్థానాలను శాశ్వతం చేయాలి. రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం ముందు మూడు డిమాండ్లు ఉంచారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే కల్పించడానికి పార్లమెంటు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. 543 లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించి 816కి పెంచే ప్రతిపాదనపైనా అడుగు ముందుకు వేయాలని చూస్తోంది. ఈ సమయంలో తమిళనాడు ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం. ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో రాజకీయ సమీకరణాల మార్పులతో ఎన్డీయే బలం మరింత పెరిగిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో, కేంద్రం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చేందుకు మరోసారి ప్రయత్నిస్తుందన్న వార్తలు వచ్చాయి. అయితే, డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.



# కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ: కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చే ప్రక్రియలో మరో కీలక అడుగు పడింది. కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ బిల్లు ఆమోదం పొందింది. 'కేరళ బిల్లు–2026'ను లోక్‌సభ మంగళవారం ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ శాసనసభ 2024లో తీర్మానం చేసింది. మలయాళంలో రాష్ట్రాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మలయాళ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును మార్చాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం 2026 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్–3 ప్రకారం అవసరమైన ప్రక్రియను పూర్తి చేస్తూ పేరు మార్పు బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చారు.

# గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీటిని నింపేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రాజెక్టుల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల పథకాల సామర్థ్య పెంపుపై సమగ్ర అధ్యయనం నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్‌ను నియమించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల వినియోగంపై దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ సూచనల మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో నీటి నిల్వలు చేపట్టడం లేదని సమావేశంలో చర్చ జరిగింది. మేడిగడ్డతో పాటు సుందిళ్ల బ్యారేజీల్లోనూ పలు లోపాలు ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ సూచనలను పూర్తిగా పాటించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ అంశంపై సంబంధిత సంస్థతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## దివ్యాంగుల సంక్షేమంపై కేంద్ర మంత్రితో ఎంపీ అర్వింద్ భేటీ

**వేగుచుక్క న్యూస్,న్యూఢిల్లీ:**



నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్‌ను న్యూఢిల్లీలో కలిశారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమం, సాధికారతపై చేపట్టాల్సిన చర్యలపై బుధవారం చర్చించారు. దివ్యాంగుల సమస్యలు, సంక్షేమ పథకాలు, సహాయక పరికరాల పంపిణీ, ప్రభుత్వ సేవల సులభతపై ఎంపీ వివరించారు. వీల్‌చైర్లు, వినికిడి పరికరాలు, కృత్రిమ అవయవాల కోసం అంచనా శిబిరాలు విస్తరించాలని కోరారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో అందుబాటు సౌకర్యాలు మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో కేంద్ర పథకాలు అర్హులందరికీ చేరేలా పనిచేస్తున్నామని ఎంపీ తెలిపారు. సహకారానికి కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ దివ్యాంగుల సంక్షేమానికి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# పెన్షన్‌లో కోత నిలుపు చేయండి




**వేగుచుక్క న్యూస్ , నిజామాబాద్ :**

ప్రవేటు, కార్పోరేట్ ఆసుపత్రులతో. ఒప్పందం చేసుకోకుండానే గత మూడు నెలలుగా పెన్షన్ లో 1.5 శాతం కోత విధించటాన్ని తెలంగాణ ఆల్ పెన్షనర్డ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ బుధవారం పెన్షనర్స్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఉద్యోగుల నుండి పెన్షనర్ల నుండి దాదాపు 250 కోట్ల రూపాయలు ఈ మూడు నెలల్లో వసూలు చేసి ఇప్పటికీ కూడా నగదు రహిత వైద్యం అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని గౌరవాధ్యక్షులు కే రామ్మోహన్రావు ఆరోపించారు. ఆరు నెలల నుంచి ఇదిగో హెల్త్ కార్డు అదిగో హెల్త్ కార్డులు అంటూ పెన్షనర్లను తిప్పుతున్నారే తప్ప కార్డ్స్ మాత్రం జారీ చేయలేదని జిల్లా అధ్యక్షులు శిర్ప హనుమాన్లు ఆరోపించారు. ఎంపానల్డ్ ఆసుపత్రుల అంగీకారం పొంది , కార్డులు జారీ చేయనంత కాలం పెన్షన్ లో కోత విధించటం నిలిపివేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఈవిల్ నారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు ప్రసాదరావు, పురుషోత్తం రావు, చంద్రశేఖర్ , రాజేశ్వర్, సాంబశివరావు, లంకా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రధాని మోదీ కీలక సూచనలు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా యువత ఎదుర్కొంటున్న సవాళ్లు, జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. రైల్వే స్టేషన్లలో కనిపించే 'షార్ట్‌కట్ విల్ కట్ యు షార్ట్' అనే హెచ్చరికను ప్రధాని గుర్తుచేశారు. ఈ సందేశం కేవలం రైల్వే పట్టాలకు మాత్రమే కాకుండా మన నిజ జీవితానికి కూడా వర్తిస్తుందని చెప్పారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అందుబాటులో ఉన్నప్పటికీ త్వరగా వెళ్లాలనే తొందరలో కొందరు ప్రమాదకరంగా రైల్వే పట్టాలు దాటుతుంటారని, ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు ప్రాణాంతకంగా మారవచ్చని హెచ్చరించారు. జీవితంలోనూ తాత్కాలికంగా సులభంగా కనిపించే అడ్డదారులు భవిష్యత్తులో పెద్ద సమస్యలకు కారణమవుతాయని మోదీ పేర్కొన్నారు. యువత కష్టపడి, బద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. మహనీయుల జీవిత చరిత్రలు చదవాలని సూచన యువత తప్పుడు మార్గాలను విడిచిపెట్టి అర్థవంతమైన జీవన గమనాన్ని ఎంచుకోవాలని ప్రధాని సూచించారు. తాము అభిమానించే, ఆరాధించే మహనీయుల జీవిత చరిత్రలను చదవాలని చెప్పారు.

## మేడిగడ్డ.. కేసీఆర్‌కు మళ్లీ నోటీసులు

గత విచారణల సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌కు పంపిన నోటీసులు ఆయనకు అందలేదని తేలడంపై న్యాయమూర్తి.. ఈసారి ఎలాంటి సాంకేతిక విఘాతాలు లేదా డెలివరీ సమస్యలు తలెత్తకుండా పక్కాగా నోటీసులు అందజేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నోటీసుల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతివాదికి సమాచారం అందినట్లు రుజువులను న్యాయస్థానం ముందు ఉంచాన్నారు. పిటిషన్‌లో పేర్లు ఉన్న ప్రతివాదులందరికీ నోటీసులు సమర్పించాల్సిన బాధ్యతను సంబంధిత యంత్రాంగానికి కోర్టు అప్పగించింది. కాళేశ్వరం ప్రాజెక్టు పనుల్లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో నాణ్యతా లోపాలు జరిగాయని, అలాగే నిధుల వినియోగంలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ గతంలో రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన ఒక ప్రైవేట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించి, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులు, కాంట్రాక్టు సంస్థలకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది.

## బకాయిలు వసూలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సక్రమంగా వ్యాపారం నిర్వహించే మిల్లర్లను ప్రోత్సహిస్తూనే, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొండి బకాయిదారులైన మిల్లర్లపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వయం సహాయక మహిళా సంఘాలకు రైస్ మిల్లింగ్ రంగంలో అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ధాన్యం కేటాయింపులు, మిల్లింగ్ ప్రక్రియలో మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా గ్రామీణ మహిళలకు ఆర్థికంగా కొత్త అవకాశాలు కల్పించాలని భావిస్తోంది. ధాన్యం నిల్వ సమయంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు ఆధునిక 'సైలో బ్యాగ్' సాంకేతికతను ప్రయోగాత్మకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## తెలంగాణ నీటి వాటాపై రాజీ ప్రసక్తే లేదు

(మొదటి పేజీ తరువాయి)

వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్‌లో పండించిన ధాన్యానికి ఎంత ధర వచ్చిందో కేటీఆర్ వెల్లడించాలని సవాల్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 1.5 కోట్ల చొప్పున భూమిని కేటాయించగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 90 లక్షలకే భూములు ఇచ్చిందని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగానే ప్రస్తుత ప్రభుత్వం భూ కేటాయింపులు చేసిందన్నారు. ఐదు ఎకరాలను రూ. 7.5 కోట్లకు కేటాయించామని, ఆ భూమి విలువ రూ. 200 కోట్లని కేటీఆర్ ఏ ప్రాతిపదికన చెబుతున్నారో వివరించాలని ప్రశ్నించారు. హైదరాబాద్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (ఎ×రూ) విధానం హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం కలిగిస్తుందని పేర్కొన్నారు.

## కేంద్రాన్ని కోరిన పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పంపిన లేఖను ప్రస్తావిస్తూ రాష్ట్రానికి ఇళ్ల కేటాయింపును వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్--2024' ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి 11.56 లక్షలకుపైగా గ్రామీణ పేద కుటుంబాలను గృహ సహాయానికి అర్హులుగా గుర్తించినట్లు మంత్రి పొంగులేటి వివరించారు. అర్హుల నిర్ధారణ, అనర్హుల తొలగింపు ప్రక్రియ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ కేంద్రం ఇంకా లక్ష్యాలను ప్రకటించలేదన్నారు. గత 12 సంవత్సరాలుగా పేదల ఇళ్ల నిర్మాణం ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో భారీగా డిమాండ్ పేరుకుపోయిందని తెలిపారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని పొంగులేటి పేర్కొన్నారు. కేంద్ర సహాయం, రాష్ట్ర వాటాకు అదనంగా ప్రతి పేద కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర బడ్జెట్‌లో ఇప్పటికే కేటాయించామని కేంద్ర మంత్రికి వివరించారు. పీఎంఏవై--గ్రామీణ్ కింద ఇళ్ల కేటాయింపును ప్రకటించేందుకు తెలంగాణకు రావాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి ఆహ్వానించారు. కేంద్ర మంత్రి స్వయంగా రాష్ట్రాన్ని సందర్శించి ఇళ్ల మంజూరు ప్రకటన చేస్తే గ్రామీణ పేదలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. తెలంగాణ ప్రజలకు అది చారిత్రాత్మక సందర్భంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.


## రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలపై ఎస్ఐపీబీ చర్చ

మొదటి పేజీ తరువాయి

భారీ స్థాయి పెట్టుబడులు ప్రతిపాదించబడినట్లు సమావేశంలో వెల్లడైంది. ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి ఈ పెట్టుబడులు కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఎస్ఐపీబీ ద్వారా అనేక పెట్టుబడి ప్రతిపాదనలు ఆమోదం పొందగా, వాటి అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ప్రతిపాదనలు మాత్రమే కాకుండా ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గత సమావేశాల్లోనూ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు కె. అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డి, వాసంశెట్టి సుభాష్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రతిపాదిత ప్రాజెక్టులపై శాఖల వారీగా అభిప్రాయాలు వెల్లడించి అమలు అవకాశాలను సమీక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, పారిశ్రామికీకరణ, ఉపాధి సృష్టి లక్ష్యాలకు అనుగుణంగా భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో పరిశీలించిన ప్రాజెక్టులు ఆమోదం పొంది అమలులోకి వస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం లభించడంతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి వేగం పెరుగుతుందని భావిస్తున్నారు.

# నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

- రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా
- కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి
- అసలు హంతకులను పట్టుకుని శిక్షించాలి
- వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



**రాజన్నసిరిసిల్ల,ఆగస్ట్12 :** సిరిసిల్లలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ చిన్నారి పేరు ప్రసన్న. ఐదో తరగతి చదువుతోంది. క్షుద్ర రాజకీయాలు, చిల్లర రాజకీయాల వల్ల ఈ పాప తండ్రిని కోల్పోయింది. ఎందుకు ఆమె తండ్రి చనిపోయాడు.. ఏదైనా చేసి రాజకీయ లబ్ధి పొందాలే. అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసైనా సరే.. చంపేసి అయినా సరే రాజకీయంగా బద్నాం చేయాలే.. అనే ఒకే ఒక చిల్లర ప్రయత్నంలోవెంగళ వెంకటేశం మన మధ్యలో లేకుండా పోయారు. వాళ్ల భార్య, పాప, తల్లిని అనాథలను చేసి ఆయన పోయారు. రాష్ట్ర రాజకీయాల్లో 20 ఏండ్లుగా నేను కూడా ఉన్నా. ఇంకా చాలా పెద్దలు ఇక్కడ సీనియర్లు కూడా ఉన్నారు. నేను ఎన్నడూ ఇంత దిగజారుడు రాజకీయం, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయం జీవితంలో కూడా చూడలేదన్నారు. మా నాన్న రాలేదు..మూడు రోజులు నేను తినలేదు అని ఆ పాప ఏడుస్తూ చెప్తుంటే మనస్సున్న మనిషి కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోవాలి అనుకుంటే ఎన్నికల్లో తలపడొచ్చు? లేదా నాయకులతో విమర్శలు చేయొచ్చు. మీరు ఇప్పటికే చేస్తున్నట్టుగా కేసులుపెట్టొచ్చు.. వేధించొచ్చు. కానీ మధ్యలో సామాన్యులను సమిధలుగా చేసి, బలిపశువులను చేసి వాళ్ల జీవితాలను ఆగం చేస్తే ఏమొస్తదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నా. చనిపోయింది వెంకటేశం.. అరెస్ట్ చేసింది చోటామోటా కాంగ్రెస్ నాయకులను. కానీ ఆ చోటమోటా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం పాత్రదారులు మాత్రమే. అసలు సూత్రదారులు పెద్దవాళ్లు వెనకాల ఉన్నరు.. తప్పించుకున్నారు. కానీ మేం వదిలిపెట్టం. వెంకటేశం భార్య మమ్మల్ని అడిగింది. అన్నా న్యాయం జరిగేదాకా మాతో ఉండండి అని అడిగింది. ఇల్లుతో ఇబ్బందికరంగా ఉంది. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల దగ్గరకుపోతే దాని కోసం నెలరోజులుగా తిప్పించుకుని ఇవాళ ఈ పరిస్థితి తెచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే నేనిప్పుడే కలెక్టర్‌తో మాట్లాడి చెప్పిన.. మీరు ఇల్లు ఇస్తరా.. ఇవ్వండి లేదా మా పార్టీ తరపున మేం ఇల్లు కట్టిస్తమనిచెప్పినం. ఇప్పుడు ఆ పాపకు 11 ఏండ్లు. ఆమె పేరు మీద రూ.3 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినం. ఆమె 18 ఏండ్లు నిండి మేజర్ అయిన తర్వాత మెచ్యూర్ అయ్యేలా డిపాజిట్ కూడా చేశాం. ఆ పాప పదోతరగతి దాకా నేనే చదివిపిస్తానని చెప్పా. చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాలనేచిల్లర ప్రయత్నం స్థానిక సిరిసిల్ల కాంగ్రెస్ నాయకత్వం చేసిందో ఇదిఎన్నటికీ కూడా క్షమించరాని నేరం. సభ్య సమాజం కూడా అసహ్యించుకునే దుర్మార్గమైన పరిస్థితని అన్నారు. దయచేసి ఈ కుటుంబానికి న్యాయం చేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నానని అన్నారు. ప్రజాప్రతినిధిగా డిమాండ్ చేస్తున్నా. వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.

## మాజీ జడ్జి యశ్వంత్ వర్మని దోషిగా తేల్చిన కమిటీ

### పార్లమెంటరీ కమిటీ ప్యానల్ విచారణలో సంచలన విషయాలు వెల్లడి



**న్యూఢిల్లీ,ఆగస్ట్12 :** ఇంట్లో భారీగా నోట్ల కట్టలు లభించిన కేసులో ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేలారు. అతడిపై మోపిన అభియోగాలు అన్నీ నిజమేనని లోక్‌సభ ప్యానెల్ నిర్ధరించింది. అయితే, ఈ విషయంలో అతడిపై ఏ చర్యలు తీసుకుంటారనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి, రిటైర్డ్ జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీలోని 30 తుగ్లక్ రోడ్డులోని ప్రభుత్వ భవనాల్లో నివాసం ఉంటున్నాడు. గత ఏడాది మార్చి 14-15 తేదీల మధ్య అతడి ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వెళ్లి మంటలను ఆర్పేశారు. ఈ ఘటనకు సంబంధించి అప్పట్లో కొన్ని ఫొటోలు బయటపడ్డాయి. సంచలన విషయాలు వెలుగు చూశాయి. అగ్నిప్రమాదం జరిగిన యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నోట్ల కట్టలున్నాయి. ఇంటి స్టోర్ రూమ్‌లో ఈ నోట్ల కట్టలు చాలా వరకు కాలిపోయాయి. కొన్ని ధ్వంసమయ్యాయి. అవన్నీ రూ.500 నోట్ల కట్టలే. ఈ అంశం వివాదాస్పదం కావడంతో పోలీసులు, ఇతర అధికారులు ఆ ఇంటికి వెళ్లి ఆ ప్రదేశాన్ని సీజ్ చేశారు. అప్పటికే ఇంట్లోని సాక్షాలు తారుమారు అయ్యాయి. ఫొటోల్లో కనిపించిన కరెన్సీ నోట్లు ఆ సమయానికి అక్కడ లేవు. మొదట ఈ నోట్ల కట్టలకు, తనకు సంబంధం లేదని యశ్వంత్ వర్మ చెప్పాడు. అసలు, ఈ నోట్లు తన ఇంటికి సంబంధం లేదని చెప్పాడు. అయితే, ఒక రిటైర్డ్ జడ్జి ఇంట్లో భారీగా నోట్ల కట్టలు కనిపించడం సంచలనంగా మారింది. జడ్జిల అవినీతి అంశం తెరమీదకు వచ్చింది. దీంతో ఈ అంశంపై పెద్ద దుమారం రేగింది. చివరకు దీనిపై పార్లమెంట్ స్పందించింది. ఈ అంశంపై విచారణ జరిపేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఒక ప్యానెల్ ఏర్పాటు చేశారు. ఈ ప్యానెల్.. ఈ అంశంపై విచారణ జరిపింది. ఈ విచారణ తర్వాత అతడిని ప్యానెల్ దోషిగా గుర్తించింది. ఇందుకు ప్రధాన కారణాలు ఇవి. ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది.. అది ఎవరిది.. ఆ డబ్బు ఎంత ఉంటుంది.. వంటి వివరాలపై యశ్వంత్ వర్మ సరైన సమాధానం చెప్పలేక పోయారు. ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చిందో తనకు తెలియదన్నాడు. ఇతరులు తన ఇంటిని అక్రమంగా వాడుకునే అవకాశం ఉందని, ఎవరో తనకు తెలియకుండా డబ్బు తన ఇంట్లో పెట్టారని వర్మ చెప్పాడు. తనపై కుట్ర చేసి ఎవరో ఆ నోట్లు తన ఇంట్లో పెట్టారని చెప్పాడు. అయితే, ఇందుకు తగ్గ సాక్షాల్ని ఆయన చూపించలేకపోయారు. ఆయన చెప్పిన సమాధానాలు నమ్మలేని విధంగా ఉన్నాయి. విచారణ ప్యానెల్ కూడా ఆ ఇంట్లోకి బయటి వ్యక్తులు వచ్చి, అంత డబ్బు ఉంచినట్లు ఆధారాలు లేవని తేల్చారు. మరోవైపు కాలిపోయిన నోట్లు తర్వాత కనిపించకపోవడంపై కూడా వర్మ సరైన సమాధానం చెప్పలేకపోయారు. ఈ అంశంలో యశ్వంత్ వర్మను లోక్‌సభ ప్యానెల్ దోషిగా తేల్చింది. వర్మ దోషిగా తేలిన నేపథ్యంలో అతడిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నది ఆసక్తిగా మారింది.

## మీరు మారిపోయారు.. మోడీతో ఖర్గే

### సుప్రియా సూలె కూతురు వివాహ రిసిప్షన్‌లో సరదా సన్నివేశం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12 :** రాజకీయ విభేదాలు పక్కనపెట్టి నేతలు సరదాగా మాట్లాడుకున్న దృశ్యం ఓ వివాహ వేడుకలో కనిపించింది. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మధ్య జరిగిన చిన్నపాటి సంభాషణ నవ్వులు పూయించింది. దిల్లీలో ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో ఈ సరదా సన్నివేశం చోటుచేసుకుంది. రిసెప్షన్‌కు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గే తదితరులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి కరచాలనం చేశారు. అనంతరం ప్రియాంకను పలకరించిన మోదీ.. ప్రియాంకా జీ ఎలా ఉన్నారు? అని అడగగా.. బాగున్నాను... మీరెలా ఉన్నారు? అంటూ ఆమె బదులిచ్చారు. నేను అలాగే ఉన్నాను అని మోదీ నవ్వుతూ అన్నారు. వెంటనే అక్కడే ఉన్న ఖర్గే కల్పించుకుని.. 'అలా ఏమీ లేదు మీరు కొంచెం మారిపోయారు' అంటూ సరదాగా చమత్కరించారు. దీంతో మోదీ నవ్వుతూ ఖర్గే భుజంపై తట్టారు. ఇద్దరూ సరదాగా చేతులు కలుపుతూ నవ్వుకున్నారు. సుప్రియా సూలే కుమార్తె రేవతి వివాహం నాగ్‌పూర్‌కు చెందిన పారిశ్రామికవేత్త సరంగ్ లఖానీతో జూన్‌లో ముంబైలో జరిగింది. ఢిల్లీలోని 6, జనపథ్‌లో సోమవారం రాత్రి ఘనంగా రిసెప్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖ నేతలు హాజరయ్యారు.

## రాయదుర్గం భూదోపిడీని అడ్డుకుంటాం

### గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం: దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, ఆగస్ట్ 12 :** రాయదుర్గంలో జరుగుతున్న ఈ భూ దోపిడీని అడ్డుకుని తీరుతామని దీనిమీద గవర్నర్, సీఐడీ, సీబీఐ దగ్గరికి పోతామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. బుధవారం రాయదుర్గం మల్కం చెరువు ఎదురుగా నిర్మిస్తున్న పీఎం ఏక్తా యూనిటీ మాల్ నిర్మాణ స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. రాయదుర్గంలో రూ.1700 కోట్ల విలువైన 7 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి పీఎం ఏక్తా మాల్ నిర్మాణం పేరుతో తన బినామీ సంస్థలకు ఎలాంటి టెండర్లు లేకుండా కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎంత పెద్ద నేరస్థుడో ఆయనకి కొమ్ము కాస్తున్న అధికారులు కూడా అంతే నేరస్థులని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కోసం గవర్నమెంట్ రూ.200 కోట్లు లోన్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ వాళ్లకు కళ్లే కనబడటం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బినామీ కంపెనీని నడుపుతున్నది ఐఏఎస్ జయేష్ రంజన్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి అని ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు దొంగ అగ్రిమెంట్లు, టెండర్లు చేసి వేల కోట్ల రూపాయలు పందికొక్కుల లాగా దోచుకుని తింటాము అంటే కర్రు కాల్చి అధికారులకు కూడా వాతలు పెడతామన్నారు.

## ముంబై ఘాట్‌కోపర్ ప్రాంతంలో విరిగిపడ్డ కొండచరియలు

### ఇద్దరు వ్యక్తులు మృతి...శిథిలా కింద చిక్కున్న పలువురు

**ముంబై,ఆగస్ట్12 :** ముంబైలో భారీ వర్షాల వేళ ఘట్‌కోపర్-కుర్లా రహదారి సమీపంలోని అశోక్ నగర్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పలువురు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున చిరాగ్ నగర్‌లోని గౌషియా చాల్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రాథోడ్ మెడికల్ సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో అక్కడి ఇళ్లు శిథిలాల కింద చిక్కుకున్నాయి. ముంబై పోలీసులు, బీఎంసీ అధికారులు ఇప్పటివరకు ఆరుగురి మృతదేహాలను వెలికితీసి సమీప ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ముంబై బ్రిగేడ్, పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్, బీఎంసీ వార్డు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగిస్తూ ప్రాణాలతో ఉన్నవారి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనలో ఇళ్లలో చిక్కుకున్న 18 ఏళ్ల సోహెల్ అన్సారీ, 14 ఏళ్ల మొహమ్మద్ అన్సారీలను రక్షించి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఇద్దరికీ స్వల్ప గాయాలు కావడంతో చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, వర్షాకాలానికి ముందే ఈ ప్రాంతంలోని పలు ఇళ్లకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడినట్లు డీసీపీ గణేశ్ షిండే చెప్పారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ఆదిలాబాద్,ఆగస్ట్12 :** ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు చెందిన బియ్యం ఒక్కసారే పంపిణీ చేస్తున్నారు. దీంతో బియ్యం దళారులు కొనుగోలు చేయడానికి గ్రామాల్లో చక్కర్లు కొడుతున్నారు. మంగళవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం మూడు నెలలకు ఒకసారి అందిస్తుంది. గతవారం నుంచి మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కొక్కరికి ఆరు కిలోలు అందిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న బియ్యం దళారులు రేషన్ దుకాణాల వెంట క్యూ కడుతున్నారు. పంపిణీ కేంద్రానికి వచ్చిన వినియోగదారునితో ధర మాట్లాడుకొని కొనుగోలు చేస్తున్నారు. సన్నబియ్యం కావడంతో ధర పెరిగింది. కిలో రూ. 15 నుంచి రూ. 18 వరకు చెల్లిస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని దళారులు మహారాష్ట్ర, ఆసిఫాబాద్ ప్రాంతాలకు ఆటోలు, బొలేరోల్లో తరిలించి అక్కడ కిలో రూ. 25కు విక్రయిస్తున్నట్లు సమాచారం. ప్రతి రేషన్ ముందు ఒక దళారీ ఉండి మరి వినియోగదారుల నుంచి బియ్యం సేకరిస్తున్నాడు.



## మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ

### తెలంగాణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చ

**హైదరాబాద్,ఆగస్ట్12 :** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బుధవారం ముంబైలో మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి ప్రగతి, 'రైజింగ్ తెలంగాణ?2047' విజన్ తదితర అంశాలను వివరించారు. తెలంగాణ-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఉన్న సత్సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎండి సి.ఎస్. శెట్టిను ముంబైలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, 'రైజింగ్ తెలంగాణ 2047' లక్ష్యాలు తదితర అంశాలను ఆయన ఎస్‌బీఐ సీఎండీకి వివరించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సంజయ్ జాజు వివరించారు.

## ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య

### స్టేషన్ ముందు కుటుంబ సభ్యుల ఆందోళన

**హైదరాబాద్, ఆగస్ట్ 12 :** ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. రాత్రి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ జె.సాయి కుమార్ బుధవారం తెల్లవారుజామున 2.30 గంటలకు ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయంలోని రెస్ట్ రూమ్‌లో ఉరి వేసుకున్నట్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు ధృవీకరించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. 2024 బ్యాచ్‌కు చెందిన సాయికుమార్‌ను.. ప్రస్తుతం ఈ-కాప్స్ డ్యూటీ కోసం ఎల్బీనగర్ ఏసీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. కర్మన్‌ఘాట్‌లో స్నేహితులతో కలిసి ఓ గదిలో ఉంటున్న సాయికుమార్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మరో వైపు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఎదుట మృతుని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సాయికుమార్ ఆత్మహత్య చేసుకోలేదని, రక్తపు మరకలు ఎలా వచ్చాయని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వందలాది మంది పీఎస్ వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఒక దశలో పీఎస్‌లోకి దూసుకెళ్లి కంప్యూటర్, ప్రింటర్ ధ్వంసం చేశారు. ఉద్రిక్తత నెలకొనడంతో భారీగా పోలీసుల మోహరించారు.



## సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ భేటీ

- ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి
- అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీఎస్ఏ సూచనలు మేరకు నడుచుకోండి

### మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల సిఎం దిశా నిర్దేశం

**హైదరాబాద్,ఆగస్ట్12 :** గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశర చేశారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశర చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. ముంపు గ్రామాలపై అధికారులు క్షేత్రస్థాయి వాస్తవ నివేదిక ఇవ్వాలని నిర్దేశిరచారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ పరిహారం పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉందని వివరించారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## జిఆర్ఎంబి ఎజెండాపై తెలంగాణ అభ్యంతరం

### ఎజెండాలో గత అంశాలను తొలగించాలని డిమాండ్

**హైదరాబాద్, ఆగస్ట్ 12 :** గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండాపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ నెల 18వ తేదీన జీఆర్ఎంబీ 18వ సమావేశం జరగనుంది. తెలంగాణ ప్రాజెక్టులపై మూడు అంశాలు అజెండాలో పెట్టడంపై అభ్యంతరం తెలిపింది. సమ్మక్క బ్యారేజీకి అనుమతులు నిలిపివేయాలనే అంశాన్ని తొలగించాలని కోరింది. తెలంగాణ ప్రాజెక్టుల టిఎసి అనుమతుల వివరాల అంశం కూడా వద్దని తెలిపింది. సిడబ్ల్యూసి తదితర సంస్థలు ఇచ్చిన అనుమతుల సమీక్ష అంశంపైనా ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశాలపై ఇప్పటికే జీఆర్ఎంబీలో విస్తృతంగా చర్చించామని వెల్లడించింది. గతంలో ఏపీ అభ్యంతరాలను సిడబ్ల్యూసి పరిశీలించి తిరస్కరించిందని తెలంగాణ సర్కార్ వాదించింది. సిడబ్ల్యూసి అవార్డు, మార్గదర్శకాల ప్రకారమే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. మూడు అంశాలను అజెండా నుంచి డ్రాప్ చేయాలని జీఆర్ఎంబీకి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సవరించిన అజెండా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే ఈ ఎజెండాపై వారం క్రితమే మాజీమంత్రి హరీష్ రావు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అజెండా అంశాలను ఎలా అంగీకరిస్తారని ప్రశ్నించారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- అపరిచితుల ఫోన్లకు సమాధానం ఇవ్వరాదు
- సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర హెచ్చరిక

**ఖమ్మం,ఆగస్ట్12 :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటలు నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు, టెలికాం సిబ్బంది పేరుతో ఫోన్ చేసి ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు వివరాలు అడగడం, వాట్సాప్ లేదా ఇతర సామాజిక మాధ్యమాల్లో ఉద్యోగాలు, బహుమతులు, లోన్ల పేరుతో లింకులు పంపి డబ్బులు వసూలు చేయడం వంటివి జరుగుతున్నాయని అన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో భయపెట్టి నగదు బదిలీ చేయించడం వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర మాట్లాడుతూ.. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా నిలిచిపోతుందని లేదా పోలీసు కేసు నమోదైందని బెదిరించినప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించాలని తెలిపారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదని, ఓటీపీ లేదా పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా సైబర్ నేరాలను చాలా వరకు అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ప్రజల సందేహాలను నివృత్తి చేశారు.

వేగుచుక్క



## టాక్సిక్ రన్‌టైమ్‌పై ఆసక్తికర ప్రచారం

ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'టాక్సిక్ ఒకటి. యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'టాక్సిక్' రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. గీతూమోహన్ దాస్ తన కథపై నమ్మకంతోనే ఈ నిడివితో సెన్సార్‌కు పంపారని సమాచారం. ఈ సినిమాను ప్రైమ్ బిగ్ స్క్రీన్ ఫార్మాట్ అయిన ఐమాక్స్‌లో కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. కన్నడ ఇండస్ట్రీ నుంచి ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదలవుతోన్న రెండో సినిమా ఇది కాగా.. రెండు ఐమాక్స్ చిత్రాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) తన ఖాతాలో వేసుకున్న ఏకైక కన్నడ స్టార్‌గా యశ్ రికార్డు సృష్టించారు. త్వరలోనే దేశవ్యాప్తంగా ఐమాక్స్ బుకింగ్స్ కూడా ప్రారంభం కానున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

### మోహన్‌లాల్ కుమార్తె విస్మయ
## తుడక్కం మూవీతో అరంగేట్రం

మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ.2.55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ.6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.





# 'ఇరుముడి'..
## శబరిమలతో సంబంధం లేదు
### దర్శకుడు శివ నిర్వాణ

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. "ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదు" అని ఆయన పేర్కొన్నారు. "ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయి" అని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.




## కలెక్షన్లలో కనకరాజు దూకుడు

మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వం- ‍రుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.




## పళ్ల బురుసు.. సందేశాత్మక చిత్రం

'పళ్ళ బురుసు' లాంటి మంచి సందేశాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు నిర్మాత సుప్రియ యార్లగడ్డ. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతి రెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ.. ఏఎన్నార్ ఉండిఉంటే మంచి చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ప్రశంసించేవారని అన్నారు. 'అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా 'పళ్ళ బురుసు'. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించిందని నాగార్జున అన్నారు. . ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణాణితో కలిసి నిర్మించిన చిత్రమే 'పళ్ళ బురుసు'. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్ట్రిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల కూడా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు. ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం అన్నారు. కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది' అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.






ఈ మధ్యకాలంలో సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వాలని ఆసక్తి ఉన్నవారు ముందుగా సోషల్ మీడియాలో మంచి క్రేజ్ సంపాదించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సోషల్ మీడియాలో పాపులారిటీ వస్తే సినిమాల్లో అవకాశాలు దక్కిన సందర్భాలు చాలానే ఉండటంతో.. చాలా మంది ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. అలాగే కొత్తగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన బ్యూటీలతో పాటు సీనియర్ హీరోయిన్లు కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అప్పుడప్పుడు తమ అందచందాలతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. సినిమాల్లో అవకాశాలు రావాలన్నా, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని కెరీర్‌లో మంచి స్థాయికి చేరుకోవాలన్నా.. ప్రస్తుతం సోషల్ మీడియా కూడా కీలకంగా మారిపోయింది. అలాంటి సమయంలో యంగ్

## మానసిక ప్రశాంతత కోసం
# అలా చేశాను..
### మమిత బైజు

బ్యూటీ మమిత బైజు మాత్రం సోషల్ మీడియాకు దూరంగా ఉండనున్నట్లు ప్రకటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం తాను మానసిక ప్రశాంతతను కోరుకుంటున్నానని, అందుకే సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చెప్పుకొచ్చింది. యంగ్ హీరోయిన్లు చాలామంది సోషల్ మీడియాలో తమ అందచందాలను ప్రదర్శిస్తూ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను పెంచుకుంటున్న సమయంలో.. మమత బైజు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం మమిత బైజు ఈ విషయంలో ధైర్యమైన నిర్ణయం తీసుకుందని, ఆమె రూటే సపరేట్ అంటూ కామెంట్లు చేస్తున్నారు.